## మల్లనపేట జాతరకి వచ్చే భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి...

### భద్రతా ఏర్పాట్లను పరిశీలన...
### జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



కోరుట్ల డిసెంబర్ 05 (ఉదయం ప్రతినిధి) గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు డిసెంబర్ 6వ తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరుగు జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏలాంటి నేరాలకు తావులేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు ఆలయ పరిసరాల్లో క్యూలైన్లలో వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు

ఈసందర్భంగా ఎస్పీ మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పి తో పాటు డిఎస్పి రఘుచందర్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ పాల్గొన్నారు

## దివ్యాంగుల్లో మానసిక దృఢత్వం ఎక్కువ



బెల్లంపల్లి, డిసెంబరు05 (ఉదయం ప్రతినిధి)దివ్యాంగులకు అద్భుతమైన ప్రతిభ ఉంటుందని తాండూర్ ఎంఈఓ మల్లేశం అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల విద్య వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) లో దివ్యంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ..దివ్యాంగులు శారీరకంగా కొంత బలహీనంగా ఉన్నప్పటికీ మానసికంగా దృడమైన సంకల్పంతో ఏదైనా సాదించగలరని అన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులకు భవిత సెంటర్ కు వచ్చే విదంగా సూచించారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన దివ్యంగా చిన్నారులకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో జిల్లా సెక్టోలర్ అధికారి కె. చౌదరి ,సత్యనారాయణ మూర్తి, కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి, శుభాష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు ఆర్ వెంకటేశ్వర్లు, డి సతీష్, ఫిజియోథెరపీ ఎస్. వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో శ్రీ శతచండీ మహాయాగం.



కరీంనగర్ టౌన్ డిసెంబర్ 05 (ఉదయం) అమ్మ వారి ఆరాధన వలన అష్టఐశ్వర్యాలతో పాటు ఆయూరారోగ్యాలు సిద్ధిస్తాయని తద్వారా శాంతియుతమైన జీవితాన్ని కొనసాగిస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి రుత్వికులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో రేపు (06-12-2024) నుండి రుత్వికుల వేద పఠనంచే వైభవోపేతంగా మరియు శోభాయమానంగా నిర్వహింపబడే శ్రీ శతచండీ మహాయాగం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి కృపాకటాక్షములతో అల్ఫోర్స్ లో చండీమాతను చాలా గొప్పగా ఆరాధించడం జరుగుతుందని తెలుపుతూ రేపటి నుండి అనగా తేది: 06-12-2024 నుండి 08-12-2024 వరకు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా వేద మంత్రాల మధ్య గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడునని మరియు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వంజీ మహారాజ్ విచ్చేస్తున్నారని చెప్పారు. 06-12-2024 ఉ.9గం.లకు స్థాపిత దేవత ఆరాధన మరియు చండీ పారాయణములు. ఉ.9-45ని.లకు అల్ఫోర్స్ అన్ని విద్యాసంస్థల నూతన విద్యా సంవత్సర రిజిస్ట్రేషన్లు ప్రారంభం. సా.4గం.లకు మహాలింగార్చన మరియు కుంకుమార్చన. 07-12-2024 ఉ.9గం.లకు స్థాపిత దేవత ఆరాధన మరియు చండీ పారాయణములు.సా.4గం.లకు శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము. 08-12-2024 ఉ.9గం.లకు చండీ హోమము మ.12:15 ని.లకు విశిష్ట అతిథి కరకమలముతో మహా పూర్ణాహుతి నిర్వహించబడునని అనంతరం వారి అనుగ్రహభాషణం ఉంటుందని చెప్పారు.మూడు రోజుల పాటు ప్రతి రోజు ఉ.8:30ని.ల నుండి మ.12:30ని.ల వరకు మరియు సా. 4 గం.ల వరకు వైదిక కార్యక్రమములు. ప్రతిరోజు అమ్మవారి తీర్థప్రసాదాలు వితరణ చేయబడునని చెప్పారు. ఇట్టి భగవత్ కార్యక్రమమంలో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట

### భక్తిని చాటుకున్న ప్రజలు
### శ్రీశ్రీశ్రీ మాధవ నంద సరస్వతి స్వామీజీ చే ప్రత్యేక పూజలు








ముధోల్: ముధోల్ నియోజకవర్గం లో ని అష్ట గ్రామంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వైభవపేతంగా జరిగింది. గత మూడు రోజులుగా అష్ట గ్రామస్తులు శ్రీరామ నామ స్మరణతో భజ నలు సంస్కృతిక కార్యక్రమాలను ని ర్వహిస్తూ భక్తి పరవశంతో రామనా మాన్ని స్మరించుకున్నారు. గురువారం శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట ముగింపు కావ దంతో శ్రీ శ్రీ శ్రీ రంగంపేట పీఠాధీశ్వర్లు జగత్ గురువులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామిజీ చేతుల మీదుగా శ్రీరామ ఆలయంలో గురువందనం, వేద స్వస్తి, ప్రాత:కాలపూజ, వావన ము లు,గర్తన్యాసం,ఉత్తరాషాడ నక్షత్ర యుక్త పుష్కరాంశ యంత్ర మూర్తి ప్ర తిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా పూజ, బలి, మహా పూర్ణహు తి,బ్రహ్మన సన్మానం, తీర్థప్రసాదాలు ఇతర పూజలను చే శారు. ఈ సందర్భంగా స్వామీజీ మా ట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనించినప్పుడే మనసుకు ప్రశాంతతగా ఉంటుంద న్నారు. గ్రామంలో చివరి రోజు కావ దంతో బాజా భజంత్రీలు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీరామచంద్ర విగ్రహాల దాత ఆర్మూర్ సంతోష్ రెడ్డి,వాణి, ప్రొద్దుటూరు విద్యాధర్ రెడ్డి, హరిప్రియ రెడ్డి కుటుంబ దంపతులను ఆలయ కమిటీ, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. శ్రీరాముని దర్శించు కోవడానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే బోస్లే నారా యణరావు పటేల్,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అను శ్రీ రాముని దర్శించు కుని ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కలను తీర్చుకున్నారు. మూడు రోజులపాటు అష్ట దిగంబర్ కళాబృం దంచే సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీరాముని జీవిత చరిత్ర పైన నాటికల ను ప్రదర్శించడంతో పలువురిని ఎంత గానో ఆకట్టుకున్నాయి.శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట చివరి రోజు కావడంతో మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీరాముని దర్శిం చుకున్నారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి, వైస్ చైర్మన్ నల్ల సుకన్య రమేష్,యువనాయ కుడు రావుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అశోక్, రావుల పోశెట్టి మాజీ ఎంపీటీసీ సునీత పోశెట్టి, వి డి సి సభ్యులు మెరుగులక్ష్మారెడ్డి,బలగారి ముత్యం, మోహన్ రెడ్డి,లోలం మురళీ, అనిల్, విజయ్,సా యిలు, విశ్వకర్మ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల అసెంబ్లీ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ధరూర్ రవి



(గద్వాల డిసెంబర్ 5 ఉదయం ప్రతినిధి) గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన ధరూర్ రవి యూత్ కాంగ్రెస్ గద్వాల అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు...ఈయన విద్యార్థి ఉద్యమాలలో, తెలంగాణ ఉద్యమం లో, గద్వాల జిల్లా సాధనోద్యమం లో క్రియాశీలంగా పని చేసి నేడు జరిగిన నేషనల్ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గద్వాల అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా ధరూర్ రవి ఎన్నికయ్యారు... ధరూర్ రవి ఎన్నిక పట్ల గద్వాల నియోజక వర్గం లోని అన్ని మండలాల యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు...ఈ సందర్భంగా ధరూర్ రవి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ నాపై నమ్మకం ఉంచిన బాధ్యతను అందించిన జిల్లా యువతకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు...ప్రజా ప్రభుత్వం చేస్తూ అభివృద్ధి సంక్షేమ పతకాలను ప్రజల లోకి తీసుకుపోతాన్నారు.

## ఘన విజయం సాధించేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు...

### .యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్.



ఎల్కతుర్తి డిసెంబర్ .(5.ఉదయంప్రతినిది) కరీంనగర్ పట్టణంలోని ఎల్కతుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సోదరుడి కొడుకు పొన్నం అనూప్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని తెలిపారు తన గెలుపు అనంతరం విలేకరుల సమావేశంలో అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎల్కతుర్తి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో ఇంతటి అందరికి ఆశీర్వాదంతో ఇంతటి ఘనవిజయం సాధించేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు..సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రము హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణలో గత పదిహేళ్లలో జరగని అభివృద్ధి ఒక ఏడాది కాలంలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసి అలాగే రైతు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసి ఎమ్మెస్పీ ధర ఇచ్చి అలాగే సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ మరియు మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, మహిళల కోసం వడ్డీరేని రుణాలు అలాగే మహిళా అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ముందుకు సాగుతూ విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తూ నిరుద్యోగుల కోసం సుమారు 60 వేల ఉద్యోగ అవకాశాలు కలిపించిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు...

ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంచి చేసే ఆలోచనతో గొప్ప మనసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు హుస్నాబాదులో పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రజల్లోకి వచ్చారని అన్నారు

## చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసిన మాజీ సర్పంచ్



బెల్లంపల్లి, డిసెంబరు05 (ఉదయం ప్రతినిధి) బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామపంచాయతీ లోని భీమన్న దేవాలయం వద్ద 20 ఏళ్లుగా ఉన్న రెండు పెద్ద వేప చెట్లను, నరికిన, వారికి సహకరించిన ముగ్గురిపై తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ డోలే సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. .

## ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



కరీంనగర్ టౌన్ డిసెంబర్ 05 (ఉదయం) ప్రపంచంలో వాలీబాల్ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని మరియు విశ్వఖ్యాతిని పొందవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలోని విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక ఆయిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనడానికి అవకాశాలు కల్పిస్తూ చేయూతనిస్తున్నామని చెప్పారు. అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వారికి ఇష్టమైన క్రీడలో నైపుణ్యం వచ్చే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో పాఠశాల స్థాయిలో నిర్వహింపబడినటువంటి అర్హత పోటీలలో పట్టు సాధించి ఇటీవల కాలంలో మెదక్ జిల్లాలో నిర్వహించినటువంటి ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి డి. అక్షిత్ రెడ్డి 8వ తరగతి, అండర్-14 బాలుర విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా డిసెంబర్ 6వ తేదీన ఉత్తరప్రదేశ్ లో నిర్వహింపబడే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.విజేతను అభినందిస్తూ పుష్పగుచాన్ని అందజేసి జాతీయస్థాయిలోను చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయాలని ఆకాంక్షిస్తూ శుభాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని విద్యార్థికి బెస్ట్ విషెస్ చెప్పారు.

## బిఆర్ఎస్వి గురుకుల బాట

### పాటశాలలోకి అనుమతి నిరాకరణ
### గేటు ముంటు బైఠాయించిన బీఆర్ఎస్వి నాయకులు



బెల్లంపల్లి డిసెంబరు05 (ఉదయం ప్రతినిధి)గురుకుల విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ ఆరోపించారు. పార్టీ ఆదేశాల మేరకు గురుకుల బాటలో భాగంగా గురువారం తాండూరు మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల సందర్శనకు వెళ్లిన విద్యార్థి సంఘ నాయకులను యాజమాన్యం అనుమతించక పోవడంతో దీంతో విద్యార్థి నాయకులు కార్యకర్తలతో కలిసి పాఠశాల ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా బడికల శ్రావణ్ మాట్లాడుతూ. గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిస్థితులు, సౌకర్యాలను అధ్యయనం చేసేందుకు వచ్చిన తమరిని పోలీసులకు ఫిర్యాదు చేసి అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. పాఠశాలలో సౌకర్యాలు సరిగా లేక ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 48 మంది విద్యార్థులు చనిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. కెసిఆర్ పాలనలో 1000కి పైగా గురుకులాలను ఏర్పాటు చేసి గొప్పగా సౌకర్యాలు కలిపిస్తే.. కాంగ్రెస్ ప్రజా పాలనలో భ్రష్టు పట్టిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుకోకూడదనే ఒక కుట్రపూరిత ఆలోచనతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతోపాటు నిధులు కూడా కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీలు పేరుతో అధికారంలోకి ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. గురుకులల్లో సరైన సౌకర్యాలు లేక అనేకమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురుకులాలపై కనీసం సమీక్ష చేసే సమయం కూడా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును అర్థం చేసుకోవాలని అన్నారు. పేద పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని, అందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల మాజీ ఎంపీపీ పూసల ప్రణయ్, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు చెన్నామల్ల చైతన్య, సీనియర్ నాయకుడు ఖమ్మం చింటూ, మండల అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు సారయ్య,మోహ,అరుణ్,సాయి,లతీఫ్, రాకేష్,జగన్,వెంకటేష్,లడ్డు,షారుఖ్,ముసవీర్,సోఫియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ లోనే ఉంటా

### పోటీలో కూడా ఉంటా
### నాపై అసత్య ప్రచారాలు మానుకోక పోయితే సరైన రీతిలో బుద్ది చెప్తా
### భోస్లే మోహన్ రావ్ పటేల్



ముధోల్, డిసెంబర్5 (ఉదయం ప్రతినిధి) బైంసా: బైంసా పట్టణంలోని స్థానిక దారబ్జి జిన్నింగ్ ఫ్యాక్టరీ భోస్లే మోహన్ రావ్ పటేల్ గారు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భోస్లే మోహన్ రావ్ పటేల్ గారు మాట్లాడుతూ తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవం అని ఒక వర్గం తమ రాజకీయ లబ్ది కోసం కక్ష్య పూరితంగా గా నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు. రాజకీయంగా అంగదొక్కలని బూటకపు ప్రచారాలు సృష్టిస్తున్నారన్నారు. నేను ప్రజా సేవ కోసం రాజకీయం లోకి వచ్చానని పల్లె పల్లెకు బీజేపీ గడప గడపకు మోహన్ రావ్ పటేల్ కార్యక్రమం ద్వారా నియోజక వర్గంలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లానని టికెట్ రాకపోయినా పార్టీలో ఉన్నానని తెలిపారు. ఎట్టి పరిస్తులల్లో బీజేపీ పార్టీ మారె ప్రసక్తే లేదు అన్నారు. రాబోయో రోజులలో కచ్చితంగా ముధోల్ నియోజక వర్గం నుంచి పోటీలో ఉంటానని నేను పదవి లో లేకపోయినా మోహన్ రావ్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు సేవ చేస్తున్నమని తెలిపారు. నాపై అసత్యపు ప్రచారాలు మానుకోవాలని లేని ఎడల ప్రజలే మీకు రాబోయో రోజులలో బుద్ది చేబుతారని హెచ్చరించారు.

# నగరపాలక సంస్థలు పారిశుద్ధ్య అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం.



కరీంనగర్ టౌన్ డిసెంబర్ 05(వుదయం) నగర పరిధిలోని షాపుల ట్రేడ్ లైసెన్స్ పై పారిశుద్ధ్య అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు సానిటేషన్ ఎస్ఐలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగరంలోని వ్యాపార దుకాణాల పన్నుల వసూలు, లైసెన్స్ జారీ, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ తదితర అంశాలపై అధికారులకు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ నగరంలోని వివిధ వ్యాపార దుకాణాల కొత్త ట్రేడ్ లైసెన్స్ దరఖాస్తులను, రెన్యువల్ పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఇప్పటివరకు లైసెన్స్ లేని షాపులను గుర్తించి నగర పాలక సంస్థ నియమ నిబంధనల ప్రకారం లైసెన్సులు జారీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కొత్తగా ట్రేడ్ లైసెన్స్ దరఖాస్తులు చేసేటప్పుడు అధికారులు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఇంటి నెంబర్ ను పరిగణలోకి తీసుకొని కొత్త ట్రేడ్ లైసెన్స్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే లైసెన్స్ ఉన్న దుకాణాలకు కొత్త ట్రెడ్ లైసెన్ జారీ చేయరాదని పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఆన్ లైన్ లోని శానిటేషన్ ఇన్స్పెక్టర్, కమిషనర్ లాగిన్లలో ఉన్న 120 పెండింగ్ దరఖాస్తులను రెండు వారాల్లో పరిష్కరించాలని కోరారు. న్యూ లైసెన్స్ చేసేటప్పుడు తప్పనిసరి మెజర్మెంట్లు తీసుకొని మాత్రమే లైసెన్స్ జారీ చేయాలని ఆదేశించారు. షాపు యజమానులు స్వయంగా కొలతలు తీసుకుని దరఖాస్తులు వివరాలు పొందుపరిచి ఉంటే అలాంటి దరఖాస్తులను తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. ఫీల్డ్ లెవల్లో పర్యవేక్షించి రీ మెజర్మెంట్స్ తీసుకోవాలని కోరారు. షాపు యజమానులు తప్పుడు కొలతలను నమోదు చేస్తే అలాంటి షాపులకు 20శాతం పెనాల్టీ విధించాలని ఆదేశించారు. ఎస్ఐల వారీగా వసూలు చేస్తున్న ట్రేడ్ లైసెన్స పన్నులు మరియు కొత్త ట్రేడ్ దరఖాస్తు వివరాలను వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎప్పటికప్పుడు డిస్ప్లే చేయాలని ఆదేశించారు. కంప్యూటర్ ఆపరేటర్లు ట్రేడ్ లైసెన్స్ దరఖాస్తులకు సంబంధించిన డైలీ రిపోర్టు పాటించి వివరాలను అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పెద్దపెద్ద కమర్షియల్ వ్యాపార దుకాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ట్రేడ్ లైసెన్స్ కట్టించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఫంక్షన్ హాల్స్, సినిమా హాల్స్, హెూటల్స్ తదితర వ్యాపార దుకాణాలకు కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ ఉండేలా చూడాలని. లేనిపక్షంలో కొత్త ట్రేడ్ లైసెన్స్ కట్టించేలా చూడాలన్నారు. అలాంటి వ్యాపార సంస్థలపై పెండింగ్లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ పనులను కూడా వసూలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, ఇంచార్జ్ ఆర్ వో సునీల్, ఎస్సైలు వెంకన్న, శ్రీధర్, శ్రీనివాస్, నరోత్తం రెడ్డి, మహేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

## ఎస్సై విజయ్ కొండ.



(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని గురువారం ఆటో డ్రైవర్ల కు అందరికీ మద్నూర్ పోలీస్ స్టేషన్ పిలిపించి ఎస్సై విజయ్ కొండ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ రోడ్డుపై ఆటోలు ఆఫి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దాన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దాన్నారు. అదేవిధంగా మద్నూర్ బస్టాండ్ లో నిలిపే ఆటోలు ఇబ్బడి ముబ్బడిగా నిల్పకుండా ..రోడ్డుపై నిలబకుండా వరుస క్రమంలో క్యూ లైన్ లో నిలబెట్టుకోవాలని డ్రైవర్లకు సూచించడం జరిగింది. మద్యం తాగి ఆటోలు నడిపితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించడం జరిగింది. పలు విషయాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# శరీరంపై మచ్చలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలి



జన్నారం,డిసెంబర్ 5(వుదయం విలేకరి) శరీరంపై మచ్చలు ఉన్నవారు తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది సూచించారు. కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం మధ్యాహ్నం కుష్టు వ్యాధి మచ్చలను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. శరీరంపై మచ్చలు ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఐఐఐటి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి

## రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి



ముధోల్, డిసెంబర్5 (వుదయం ప్రతినిధి) బాసర ఐఐఐటి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి అధికారులను ఆదేశించారు. గురువారం బాసర ఐఐఐటీ ని విద్యా కమిషన్ చైర్మన్ సందర్శించి విద్యార్థులు, అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమైన అంశాలను చర్చించారు. విద్యా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరంగా చర్చించారు. విద్యార్థుల అభిప్రాయాలు, వారి అవసరాలు, సమాధానాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ఐఐఐటీ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటి లో ప్రవేశాలు పొందారన్నారు. విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ, క్యాంపస్ వాతావరణం, బోధన నాణ్యత, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. వర్సిటీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, తదితర సౌకర్యాలను అధికారులు విద్యా కమిషన్ చైర్మన్ కి వివరించారు. అనంతరం వంటగది, తరగతి గదులు, బాలికల వసతి గృహాన్ని పరిశీలించి అధికారులకు విద్యా కమిషన్ చైర్మన్ పలు సూచనలు చేశారు. వంటగదిలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. క్లాస్ రూమ్ లో విద్యార్థులకు అందుబాటులో ఉండే సదుపాయాలు, ఫర్నిచర్ స్థితి, బోధన సామగ్రి, సాంకేతిక వనరుల అందుబాటులో ఉంచాలని సూచించారు. మ్యూజిక్, జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు, సందర్శించి భద్రతా చర్యలు, సీసీటీవీ, సెక్యూరిటీ, మంచినీటి సరఫరా పరిశీలించి పరిశుభ్రత ను పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం బాసర మండలంలోని బిద్రెల్లి ప్రభుత్వ పాఠశాలను విద్యా కమిషన్ చైర్మెన్ సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, తరగతి గదులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి తనిఖీ చేసి ఆయా పాఠశాలలు వసతి గృహాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు ప్రభుత్వ నియమాల ప్రకారం నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనశాల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం నర్సాపూర్ కేజీబీవీ ని సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమాలలో విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ఐ ఎఫ్ టి మాజీ డైరెక్టర్ మురళీదర్శన్, కార్యాలయ పర్యవేక్షకులు రణధీర్ సాగి, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, మోహన్ సింగ్, శ్రీనివాస్, ముధోల్ మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు పవన్ చంద్ర, శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## రాజీవ్ ప్రాంగణంలో లక్ష మందితో బహిరంగ సభ



నల్లగొండ డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి): ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 తో ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన "రాజీవ్ ప్రాంగణం" లో లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం వస్తున్న దృష్ట్యా గురువారం మంత్రి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నూతన వైద్య కళాశాల వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందుగా సుమారు 1000 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. 2008 లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద బ్రాహ్మణ వెల్లముల రిజర్వాయర్ మంజూరు కాగా, 80శాతం పనులు పూర్తయ్యాయని, అయితే గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేయలేదని,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం పనులను పూర్తిచేశామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి కి సైతం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రి 4540 కోట్ల రూపాయలు పెంచి మంజూరి ఇవ్వడం జరిగిందని, అమెరికా నుండి బోర్ మిషన్ కు సంబంధించి బేరింగ్ మంజూరు చేయించడం జరిగిందని, 4000 నుండి 6000 క్యూసెక్కుల నీటితో నాలుగు లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు వస్తుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ -2 ఎనర్జైజేషన్ ప్రారంభం తర్వాత నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ బి సి గంధం వారి గూడెం వద్ద 275 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ను ప్రారంభిస్తారని ,అంతేగాక అక్కడే 40 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అంతే కాక నల్గొండ జిల్లా కేంద్రంలో సెట్విన్ ద్వారా మహిళలకుద్దేశించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్నీ ప్రారంభిస్తారని, లైబ్రరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కనగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలు మంజూరయ్యాయని, వాటికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. పదికోట్ల రూపాయలతో ఎల్లారెడ్డిగూడెం వద్ద టూరిజం ద్వారా హరిత హెూటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. నల్గొండలో ఎస్ ఎల్ బి సి గంధం వారిగూడెం మెడికల్ కళాశాల పక్కన " రాజీవ్ ప్రాంగణంలో" నిర్వహిస్తున్న బహిరంగ సభకు లక్ష మంది ప్రజలు హాజరుకానున్నారని, ప్రజలందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ,అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం,బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,ఆర్డీవో అశోక్ రెడ్డి,డీఎస్పి శివరాం రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా ప్రభుత్వానికి పార్టీకి మధ్య వారధిగా పని చేస్తాం

**అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తాం**

ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం తిరుపతి



ధర్మపురి,డిసెంబర్ 05(వుదయం విలేకరి): గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని, అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడానికి ప్రభుత్వానికి పార్టీకి మధ్య వారధిగా పనిచేస్తామని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు అప్పం తిరుపతి పేర్కొన్నారు. గురువారం ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో అప్పం తిరుపతి 160 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అప్పం తిరుపతి మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లా డుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి...

## : మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా బాచుపల్లి టమాటో రెస్టారెంట్ బాంకెట్ హాల్ లో గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ బౌరంపేట్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన 2024 చాప్టర్1 గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రపంచ సమస్యలపై లోతైన అవగాహన విద్యార్థులకు ఇప్పటినుండే నాయకత్వ నైపుణ్యాలు,

పరిశోధన, రచన, పబ్లిక్ స్పీకింగ్ నైపుణ్యాలు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవకాశం కల్పించడం వంటి అంశాలు మోడల్ యునైటెడ్ నేషన్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని, ఎం యు ఎన్ ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయిల వరకు విద్యార్థులకు అందుబాటులో ఉందని, ప్రతి వయస్సు వర్గానికి అనుగుణంగా సమావేశాలు నిర్వహించబడతాయని, అలాంటి కార్యక్రమం గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ వారు నిర్వహించడం సంతోషకరమని ఛైర్మెన్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ గాయత్రి బొర్లగడ్డ, సిబ్బందికి అభినందనలు తెలుపుతూ విద్యార్దులు భవిషత్ లో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాని తెలిపారు .ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆహార పదార్థాలలో రాళ్లు, పురుగులతో విద్యార్థుల ఇబ్బందు.

**తల్లిదండ్రుల ఆరోపణలు.**

శంకరపట్నం డిసెంబర్05(వుదయం ప్రతినిధి): శంకరపట్నం మండల కేంద్రంలో గత కొంతకాలంగా ఎస్సీ హాస్టల్, కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్, తెలంగాణ మోడల్ స్కూల్ , జిల్లా పరిషత్ స్కూల్ లలో సరైన ఆహార పదార్థాలు లేక విద్యార్థిని విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజనం సమయాన ఈ ఇబ్బంది అధికంగా ఉంటుంది. విద్యార్థులు తినే ఆహార పదార్థాలు సక్రమంగా ఉండడం లేదని,విద్యార్థులు వాపోతున్నారు. తినే ఆహార పదార్థాలు, బియ్యం, కాంట్రాక్టర్ల లోపమేనని ఆయా పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ వాపోతున్నారు. తాము అన్నం వండితే పురుగులు, రౌతులు, అన్నం సక్కగా ఉడకకపోవడం ఇత్యాది సమస్యల వలన విద్యార్థులు అనారోగ్యానికి గురవుతూ కడుపునొప్పులు వాంతులు విరోచనాలకు గురవుతున్నారు. విద్యార్థులకు కడుపునొప్పి కడుపులో మంటలు రావడం, జరుగుతుందని దీంతో ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నామని, తల్లిదండ్రులు పేర్కొంటున్నారు, తాము దావకానాల చుట్టూ తిరగవలసిన పరిస్థితి వస్తుందని, వారు అంటున్నారు. ఆదర్శ పాఠశాలల్లో కూడా అన్నం సక్రమంగా ఉడకడం లేదని వారు అంటున్నారు. మంచినీళ్ల కు గత వారం రోజుల నుండి అనుకుంటున్నామని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాలికలు తెలిపారు. చాలా కష్టమవుతుందని దీంతో అనేక ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేజీబీవీలో ఉడకని అన్నం తో విద్యార్థులకు కడుపునొప్పి విరోచనాలు వస్తున్నాయని దీంతో తాము అనేక ఇబ్బందులు ఎదుర్కోవాలి వస్తుందని వారు అంటున్నారు. ఈ మండలంలోని పాఠశాలల్లో హాస్టల్లో, సరైన అధికారుల, ప్రజాప్రతినిధుల నిఘా లేకపోవడం విద్యార్థులు ఎదురుకోవాల్సి వస్తుంది అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది ఏది ఏమైనాప్పటికీ హాస్టల్లో, పాఠశాలల్లో, సక్రమమైన ఆహారం పెట్టిన తర్వాత మంచిగా భోజనం చేస్తారని వారు పేర్కొంటున్నారు.

## పత్తి, మిర్చికి జెండా పాట నిర్వహించిన మార్కెట్ నిర్వాహకులు

పినపాక, డిసెంబర్ 5(ఏ.ఎం.ఎస్): ఖమ్మం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నందు గురువారం మార్కెట్ నిర్వాహకులు పత్తి, మిర్చి, ఏసి మిర్చికి జెండా పాట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్తి క్వింటా 7100, కొత్త మిర్చి 13, 111, ఏసి మిర్చి 16, 200 పలికినట్లు తెలియజేశారు అదేవిధంగా మార్కెట్కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

## విద్యార్థులకు అనుగుణంగా బస్సును నడపాలని బస్టాండ్ ముందు ఆందోళన

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబర్ 5(ఏ.ఎం.ఎస్): చేర్యాల బస్టాండ్ వద్ద విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపాలని సీపీఐ డివిజన్ కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. పోతిరెడ్డిపల్లి, పెదరాజుపేట, నాగపురి గ్రామాల విద్యార్థులకు బస్సు మధ్యాహ్నం 3 గంటలకు వెళ్ళిపోవడం వల్ల విద్యార్థులకు సాయంత్రం 4: 40 వరకు కాలేజీ, స్కూల్లో ఉండడంవల్ల ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. 5 గంటలకు చేర్యాల నుండి నాగపూర్ వరకు బస్సును నడపాలని బస్టాండ్ ముందు నిరసన తెలిపి ఆందోళన చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

భద్రాచలం, డిసెంబర్ 5(ఏ.ఎం.ఎస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులు పరిశీలించారు. వార్డులు తిరిగి రోగులతో మాట్లాడి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయ పాలనా పాటించాలని సూచించారు.

# ఉదయ సముద్రం ప్రాజెక్టు బిఆర్ఎస్ హాయంలోనే ట్రయల్ రన్

## కాంగ్రెస్ పార్టీ కొత్తగా చేసింది ఏమీ లేదు

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నల్లగొండ డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి): బిఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తది చేసిందేమీ లేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ నెల 7న నల్లగొండ జిల్లా పర్యటనకు సిఎం వస్తున్న నేపథ్యంలో గురువారం చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల నమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోని రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కొత్తగా చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రైతులకు సాగునీరు ఇవ్వాలని ఎస్ఎల్బీసీ కింద చేపట్టిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు బీఆర్ఎస్ హయంలోనే నిధులు ఇచ్చి పనులు చేశామని కెసిఆర్,కేటీఆర్ హరీష్ రావు,జగదీశ్ రెడ్డి సహకారంతో ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి వచ్చి కొత్తగా చేసేది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి దామరచర్లలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో నల్లగొండలో మెడికల్ కాలేజీ, రైతులకు సాగునీరు ఇవ్వాలని బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కు బీఆర్ఎస్ హయాంలోనే నిధులు ఇచ్చి పనులు చేశామన్నారు. రూ. 300 కోట్ల ల్యాండ్ ఈక్వేషన్ లైనింగ్ వర్క్, రూ. 200 కోట్ల కెనాల్ వరకు పూర్తి కావడానికి రూ. 500 కోట్లు విడుదల చేసి పనులు పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. 12 నెలల కాలంలో రూపాయి కూడా ఇవ్వలేదన్నారు పైసా పని చెయ్యకుండా ఎందుకు వస్తున్నారని కేసీఆర్ చేసిన పనులకు శిలపలకాలు వేయించుకోవడం కోసం వస్తున్నారా కేవలం వాటిని ప్రారంభించడం కాకుండా జిల్లా అభివృద్ధికి ఏం నిధులు ఇస్తారో చెప్పాలనీ డిమాండ్ చేసారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు రూ. 500 కోట్లు ప్రకటించాలని సిఎం ను కలసి వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బిఆర్ఎస్ మండల కార్మిక విభాగం అధ్యక్షులు కొలను సతీష్ గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్,నాయకులు సుంకరి యాదగిరి,కోనేటి ఎల్లయ్య, జిట్ట బొందయ్య, కందాటి రమేష్ రెడ్డి, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# డిజెఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం



పెద్దపల్లిజిల్లా: డిసెంబర్, 5 (వుదయం) ప్రతినిధి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిజంలో చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు అనే వివక్షకు తావు లేకుండా, అక్రిడేషన్, నాన్-అక్రిడేషన్ అనే వ్యత్యాసాలు లేకుండా సమానత్వం కోసం డిజెఎఫ్ కృషి చేస్తోందని పేర్కొన్నారు. అన్ని వర్కింగ్ జర్నలిస్టులకు అవసరమైన ప్రయోజనాలు అందించేందుకు డిజెఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తుందని, సామాన్య ప్రజల తరఫున కూడా న్యాయం జరిగే వరకు పోరాడటం డిజెఎఫ్ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోలా శ్రీనివాస్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లయ్య మహర్షి, జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ స్టేట్ కన్వీనర్ సింగరయ్య, జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి కుమార్, ఉపాధ్యక్షులు కన్నూరి రాజు, మాతంగి శివరాజ్, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి కణం అవినాష్, ప్రచార కార్యదర్శి బెజ్జాల ప్రభాకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు పోలుదాసరి రజిత తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షారుఖ్.



శంకరపట్నం డిసెంబర్05(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ అగ్ర నాయకులు శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,లా నాయకత్వంలో పనిచేయనున్నట్లు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షారుఖ్, శంకరపట్నం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు అజయ్, ఉపాధ్యక్షులు పురెళ్ళ ప్రశాంత్ తెలిపారు. శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం నాడు విలేకరులతో వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర టీపీసీసీ, అధ్యక్షులు మహేష్ గౌడ్, నాయకత్వ అంకితభావంతో అహర్నిశలు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. ముచ్చటగా మూడోసారి బిజెపి కేంద్రంలో అధికార వచ్చిందని కానీ ముచ్చటగా మూడే నెలల లోపల పార్టీ దేశాన్ని ముక్కలుగా చేస్తుందని వారు ధ్వజం ఏత్తారు. దేశాన్ని మతోన్మాదం, కులోన్మాదం, రెచ్చగొడుతుందని వారు అన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,ల కృషి వలననే తాము ఎన్నిక అయ్యామని వారు చెప్పారు. తాము గత 8 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా కొనసాగుతున్నామని షారుఖ్, అజయ్,ప్రశాంత్,లు చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆధ్వర్యంలో వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. వారి నియమ్మకానికి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మోలుగురి సదానందం,ఎస్సీ సెల్ మండల అధ్యకుల్లు బొజ్జ చేంద్రమొగిలి,తదితరులు పాల్గొన్నారు.

# మల్లు వెంకట నర్సింహా రెడ్డి జీవితం నేటి నాయకులకు ఆదర్శ ప్రాయం



చిట్యాల డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి)బీ సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి కా, మల్లు వెంకట నర్సింహా రెడ్డి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శ ప్రాయం అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన కా, మల్లు వెంకట నర్సింహా రెడ్డి వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఇరువై సంవత్సరాల పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి గా, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా ఎనలేని కృషి చేసిన వి.యన్ సేవలు వ ం ం వ లో ని వ ని కొనియాడారు. పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రాజకీయ ఎత్తుగడలు వేయడంలో ఆయనకు సాటి ఎవరూ లేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల నాయకులు ఐతరాజు యాదయ్య, మాదరగోని వెంకన్న,శివనేనిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, మాజీ యం పి టి సి మెంబర్ చొప్పరి మల్లేశం,పాలమాకుల అర్జున్, గుడిసె లక్ష్మినారాయణ, చిర్రబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మృతిక దినోత్సవం



చిట్యాల డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి)బీ రసాయన ఎరువులను వాడడం తగ్గించి జీవకారక ఏరువులను వాడడం వల్ల భూమి సజీవంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరి బాబు అన్నారు. గురువారం నాడు ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలో అన్ని రైతు వేదికల వద్ద రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశలలో భాగంగా గుండ్రంపల్లి లో ఏవో పాల్గొని మాట్లాడుతూ భూమి పైన ఉన్న పొరలు మాత్రమే నేలగా పరిగణింపబడుతుంది జీవరాశులతో మిగతమై సేంద్రియ పదార్థాలు కలిగి ఉండడం వల్ల మొక్కల పెంపకానికి పడతాయని అన్నారు.

రసాయన ఎరువులు వాడి నేలను సజీవంగా ఉంచకపోతే భావితరాలకు ఎన్ని రసాయన ఎరువులు వాడిన పంట దిగుబడి రాదని తెలిపారు దీనికోసం జీవకారక ఎరువులను వాడాలని సూచించడం జరిగింది పచ్చి రొట్టె ఎరువులు అయినా జిలుగు జనుము లాంటి మొక్కలను పెంచి భూమిలో కల్యాణడం వల్ల నేల సారం జరుగుతుందని తెలిపారు వర్షాలకు మేల కారం కొట్టుకోకుండా ఏటవాలుగా అడ్డంకి వర్షాలు చేయాలని ఉన్నారు కేవలం వరి పత్తి కాకుండా పంట మార్పిడి చేస్తూ నెలలో పోషకాలు తగ్గకుండా జాగ్రత్త వహించాలని అన్నారు భూమిలోని మట్టి నమూనాను సేకరించి ల్యాబ్ లో పరీక్షలు చేయించి మట్టిలో పోషక విలువలు తెలుసుకొని ఆ మట్టికి అవసరమైన ఎరువులను మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మీనా కుమారి,కృష్ణకుమారి,శశాంక, మనీషా,వాసుదేవరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదరకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు బర్రె జహంగీర్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదరని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి పుట్టినరోజు విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ%ా% ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వైద్యశాఖలో తనదైన ముద్రను వేస్తు ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే వ్యక్తి దామోదర రాజనర్సింహా అని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే వైద్య శాఖలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టి నిరుపేదలకు మెరుగైన ఉచిత వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రచించి రూపకల్పన చేసి అమల్లోకి తీసుకొచ్చారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ఉచిత వైద్య పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు కొత్తగా 163 చికిత్సలను వర్తింప జేసేలా చర్యలు తీసుకున్నారు. ఆరోగ్య శాఖలో 7750 పోస్టులను భర్తీ చేసి, నియామకలు జరిపారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసేస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 6494 పోస్టులకు నోటిఫికేషన్లను విడుదల చేసి, భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా 8 ప్రభుత్వ మెడికల్ కళాశాలు, హస్టళ్లను, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకొచ్చారని కొనియాడారు. ఇంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం "తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చడంలో దామోదర్ రాజనర్సింహ కీలకంగా వ్యవహరించారని ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి రాష్ట్ర ఏర్పాటు అవశ్యకతను, ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రజంటేషన్ రూపంలో వివరించి సోనియా గాంధీని ఒప్పించగలిగిన వారిలో దామోదర్‌ది ప్రత్యేక గుర్తింపనే చెప్పవచ్చని ఆయన పేర్కొన్నారు యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగల ప్రదీప్, సయ్యద్ ముల్తానిషా, హీరకార్ శ్రీనివాస్ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

### విద్యార్థుల మేదస్సును పెంచడానికి - పోటీ పరీక్షలు అవసరం - మోటకొండూర్ ఎం ఈ ఓ రఘురాం రెడ్డి



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : విద్యార్థుల మేధస్సును పెంచడానికి పోటీ పరీక్షలు బాగా ఉపయోగపడతాయని, విద్యార్థులకు గణిత నైపుణ్యాలను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేని మోటకొండూరు ఎం ఈ ఓ రఘురాం రెడ్డి తెలిపారు. ఆయన గురువారం మోటకొండూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభ పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ పోటీ పరిక్షలలో బి.శివప్రసాద్ మొదటి స్థానం, ఓ.ధనలక్ష్మి రెండవ స్థానం, పాల్త్య సంతోష్ మూడవ స్థానం సాదించారని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల పెంపొందించాలని తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలోటి ఎం ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై రాజశేఖర్ రెడ్డి , సుధారాణి, సీనియర్ ఉపాధ్యాయులు రాజగోపాల్, ప్రభాకర్ రెడ్డి, విశ్వరూపం వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

## కాంగ్రెస్ పార్టీ ఏడాదిపాలన పై చార్జి షీటు విడుదల



ధర్మపురి డిసెంబర్ 5 (వుదయం విలేఖరి): కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఏడాదిపాలన పై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చార్జీ షీట్ విడుదల చేసి వైఫల్యాలను ప్రజల వివరించామని బిజెపి సీనియర్ నాయకుడు కన్నం. అంజయ్య పేర్కొన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ అధ్యర్యంలో ధర్మపురి నియోజకవర్గం లొ కాంగ్రెస్ ఏడాది పాలన వైపాల్యలపై బీజేపీ ఛార్జ్ షిట్ విడుదల చేయడం జరిగింది ధర్మపురి పట్టణం లొ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ప్రధాన వీధుల్లో 500 బైక్ లతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు అనంతరం ధర్మపురి లొ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపల్యలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము.రాంబాబు, బండారు. లక్ష్మణ్,సంగెపు. గంగారాం, బెజ్జరపు.లావణ్,పిల్లి.శ్రీనివాస్,ఆకుల. శ్రీను,గాజు.భాస్కర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ ప్రదర్శన ప్రారంభోత్సవం...



మెట్ పల్లి డిసెంబర్ 05 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద నవచేతన విజ్ఞాన సమితి ప్రజాపక్షం దినపత్రిక సంచార పుస్తకాలయ ప్రదర్శనను నవ చైతన్య విజ్ఞాన సమితి సంస్థ ఆదేశాల మేరకు ప్రజాపక్షం దినపత్రిక మెట్ పల్లి ఆర్సి ఇంచార్జ్ రిపోర్టర్ మహమ్మద్ వసీం ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ప్రెస్ క్లబ్ టీ డబ్ల్యూ జె ఐ జె యు అధ్యక్షులు గోరుమంతుల నరేందర్ జిల్లా సీనియర్ పాత్రికేయులు అలలా శంకర్ షౌకత అల్లి తో కలిసి నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని ఆహ్వానించిన ప్రజాపక్షం రిపోర్టర్ మహమ్మద్ వసీం ని అభినందిస్తున్నామని పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుసుకోవచ్చని కావున ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు ప్రపంచానికి సంబంధించిన వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన జ్ఞానానికి సంబందించిన చైతన్యానికి సంబందించిన అన్నిటికి మూలాధారం ఒక పుస్తకమే కాబట్టి ప్రతీఒక్కరూ పుస్తకాలు చదవాలని కోరారు

పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవచ్చని పుస్తకాలు ప్రతి మనిషిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని మంచి నడవడికని నేర్పుతాయన్నారు ఈ మధ్య కాలంలో ప్రజలు సెల్ఫోన్ మోజులో పడి పుస్తకాలు చదవడంలో చాలా వెనుకబడి పోతున్నారని వాస్తవంగా ఒక సెల్ఫోన్లో 30 శాతం సమాచారం మాత్రమే ఉంటుందని పుస్తకంలో 100 శాతం సమాచారం ఉంటుదన్నారు ప్రజలకు పాఠకులకు వినోదానికి విజ్ఞానానికి ఎంతగానో ఉపయోగపడే పుస్తకాలు ఎక్కడికో దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే ఇబ్బంది కలగకుండా మన మెట్ పల్లి పట్టణానికి విచ్చేసి మనకు కావాల్సిన పుస్తకాలను పాఠకులకు అందిస్తున్నందుకు నవచేతన విజ్ఞాన సమితి వారిని అభినందిస్తున్నామన్నారు

ఈ సందర్భంగా నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయంలో విజ్ఞానం వినోదం సైన్స్ సాహిత్యం బాలల కథలు నవలలు గణితం ఆధ్యాత్మికం పర్సనాలిటీ సాంకేతికత సామాజిక శాఖలకు చెందిన పుస్తకాలు పిల్లలకు పెద్దలకు ప్రతీఒక్కరికీ ఎంతగానో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు లభిస్తాయన్నారు ఈ నెల నవంబర్ 29 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు ఇక్కడే మన మెట్ పల్లి పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ వినియోగించు కోవాలని కోరారు ఈసందర్భంగా నవచేతన సంచార పుస్తకాలయం ప్రదర్శనను ప్రారంభించిన ముఖ్యఅతిథులకు అధికారులకు నాయకులకు మెట్ పల్లి ప్రాంత ప్రజలకు నవచేతేన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ సిబ్బంది ఇంచార్జి సిహెచ్ గోపాలకృష్ణ జి ప్రభాకర్ యాదయ్య మెట్ పల్లి ప్రజాపక్షం రిపోర్టర్ మహమ్మద్ వసీం నవచేతన విజ్ఞాన సమితి సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా టి యు డబ్ల్యూ జే ఐ జే యు ఉపాధ్యక్షులు కోటగిరి దశరథం మహమ్మద్ షాహిద్ దాసం కిషన్ భాస్కర్ అంకితి భరత్ గట్టుపెల్లి రాజశేఖర్ మసూద్ జోగి శ్రీనివాస్ తారి రాజశేఖర్ అబిద్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు సన్మానం...



మెట్ పల్లి డిసెంబర్ 05 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అమ్ముల రాహుల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యండి సల్మాన్ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్ మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్ లను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సన్మానించి అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపొందిన అభ్యర్థులకు రానున్న రోజుల్లో పార్టీ కోసం కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి కూన రాకేష్ కొమ్ముల చిన్నారెడ్డి మైస లక్ష్మి దామెర రాజశేఖర్ రెడ్డి బీర్కుల విజయ్ పటేల్ భరత్ రాజ్ రొడ్డ రాజ మగ్గిడి నందం కల్లెడ గంగాధర్ యండి జఫర్ బైండ్ల శ్రీకాంత్ పొన్నం భూమనందం ఇప్పపల్లి గణేష్ మామిడి రాజశేఖర్ రెడ్డి గోపిడి నరేష్ సాల్ల సునీల్ మహమ్మద్ రహీమ్ దామ రాజేష్ దండవేణి నర్సయ్య బద్దం అశోక్ రెడ్డి శంకర్ మైస ఉమేష్ ముద్దం ప్రశాంత్ నల్లపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన విజయోత్సవాల పేరిట ప్రజల సొమ్ము దుర్వినియోగం...

**-ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణాలు మాఫీ చేశారా...?**

**-ప్రతి పేద మహిళలకు రూపాయలు 2500 ఇచ్చారా...?**



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) ప్రతి నియోజకవర్గంలో ఒక స్టడీ సర్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని చెప్పారు మరి జగిత్యాల నియోజకవర్గంలో ఎక్కడ ఏర్పాటు చేశారని ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈసందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ సంవత్సర కాలం పాటు సాగిన మీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన అంధకారంలోకి నెట్టబడిన తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రజలకు ఏం చేశారని ప్రజా పాలన విజయోత్సవాలకి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి నాంది పలికారు ఎన్నికల సమయంలో మీరు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో గడిచిన సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మీరు ఎంతవరకు సఫలీకృతులయ్యారు అనేది ముందు తెలంగాణ ప్రజలకు చెప్పి ప్రజల పట్లా మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు జగిత్యాల నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి నేను కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం సృష్టికర్త అని చెప్పుకుంటున్నారు కదా మరి ఎంతమందికి ఇచ్చారు తులం బంగారం...? ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చినందుకు విజయోత్సవాల...? గురుకుల పాఠశాలలో ఆహారాన్ని కలుషితం చేసి విద్యార్థుల ఊపిరి తీసుకున్నందుకు ఈ విజయోత్సవాల..? తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణ చేయడంలో విఫలమైనందుకా ఈ విజయోత్సవాలు..? హిందువుల ఆరాధ్య దేవి దేవతల పైన గుడుల పైన జరుగుతున్న దాడులకు ఈ విజయోత్సవాల...? కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం మాటకే పరిమితమైంది చదువుకునే ప్రతి ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తామని నిరుద్యోగ భృతి 4000 రూపాయలు అర్హులకు రేషన్ కార్డులు ఇస్తామని వాగ్దానాలు చేశారు మరి ఏమయ్యాయి అంగన్వాడీ టీచర్లకు నెలకు 18 వేల వేతనం పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు అది ఏమైంది జర్నలిస్టుల సహా నిధి కింద ఇస్తామన్నా ఐదు లక్షల నగదు మాటకే పరిమితమైంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నీళ్లలోనే హోంగార్డుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు కదా ఏమైంది సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు అది ఎంతవరకు అందించారు ప్రమాదవశాత్తు చనిపోయిన గీత కార్మికులకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా పెంపు హామీ ఇంతవరకు అమలుకు నోచుకోలేదు రజకుల అభివృద్ధికి గొల్ల కురుమల కు ఇస్తామని ఆర్థిక సహాయం చేస్తామన్న వాగ్దానం ఇంతవరకు నిలబెట్టుకోలేదు అందుకేనా ఈ సంబరాలు అని ప్రశ్నించారు ఈకార్యక్రమంలో మీటింగ్ ఇంచార్జ్ నలువాల తిరుపతి కో ఇంచార్జ్ కల్లెడ ధర్మపురి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ జిల్లా ఆఫీస్ బేరర్ జుంబార్తి దివాకర్, బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య అర్బన్ మండల అధ్యక్షులు రాంరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు సిరికొండ రాజన్న జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత దీటి వెంకటేష్ శ్రీకాంత్(టిల్లు) కదార్ల లావణ్య జిల్లా మండల పదాధికారులు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షున్ని అభినందించిన ఎమ్మెల్యే



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సాయికుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో మర్యాదపూర్వకంగా కలవగా సాయికుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్ ప్రభాత్ సింగ్ ఠాగూర్ బోయినపల్లి శరత్ రావు రంగు మహేష్ వంశి బాబు గాదే కార్తీక్ ఏనుగుల రాజు శ్రీనివాస్ మణికంఠ ఈశ్వర్ శ్రీశాంత్ రావు రోహిత్ విశాల్ వైష్ణవ్ తదితరులు పాల్గొన్నారు

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇంద్రాల హరీష్



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల హరీష్ ఎన్నికయ్యారు ఈసందర్భంగా ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నను పోటీ చేయడానికి అవకాశం కల్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు ధన్యవాదాలు తెలిపారు నాకు ఓటు వేసి గెలిపించిన కోరుట్ల మండలంలోని యువతకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజుల్లో కోరుట్ల మండలంలో కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేయడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు

# 1 లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత...

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణానికి చెందిన మతీన్ షరీఫ్ ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో భాదపడుతుండగా వార్డు నాయకులు ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నిమ్స్ లో చికిత్స నిమిత్తం 1 లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్ఓసిని షరీఫ్ కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ ఎస్సీ ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు దూమాల రాజ్ కుమార్ మోబిన్ మొయిన్ జమీల్ జమ్మూ అజాం తదితరులు పాల్గొన్నారు

# పైడిమడుగులో ఇసుక రీచ్ పాయింట్ ఏర్పాటు...



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పరిసర గ్రామ ప్రజలు కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయడం జరిగింది కావున ఇసుక కొరకు ఆన్లైన్ నందు మన ఇసుక వాహనం అనే వెబ్సైట్ ద్వారా లేదా యాప్ లేదా మీసేవ కేంద్రాలలో తగిన రుసుము చెల్లించి ఇసుకను బుక్ చేసుకొని కొనుగోలు చేయవలసిందిగా కోరుతున్నట్లు కోరుట్ల మండల తహసిల్దార్ ఇట్యాల కిషన్ తెలిపారు

# ఉచిత నేత్ర వైద్య శిబిరం...

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రి ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గం చెందిన నిరుపేదలైన 15 మందికి ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు చేసి ఉచిత కంటి అద్దాలు మందులను పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ నాయకులు చెట్పల్లి సుధాకర్ బొడ్డు దామోదర్ శ్రీనివాసరావు శ్రీరాం బిక్షపతి మహిపాల్ రెడ్డి మారుతి గంగ నీలయ్య చంద్రమౌళి మల్లేశం బుచ్చిరాజం పావని కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా కటుకం చంద్రశేఖర్...



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) గత ఆగస్టు నెలలో జరిగిన యూత్ కాంగ్రెస్ మెంబర్ షిప్ ఆన్లైన్ ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల ఫలితాలను బుధవారం ప్రకటించారు తెలంగాణ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా సమీప అభ్యర్థి పెద్దిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మీద 139 ఓట్లతో కటుకం చంద్రశేఖర్ గెలుపొందారు తన విజయానికి కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరం చంద్ టీపీసీసీ డేలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు లకు కటుకం చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు

# నూకపల్లి డబల్ బెడ్ రూమ్ లలో జరుగుతున్న మౌళిఖ సదుపాయముల పనులను పరిశీలన

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి డబుల్ బెడ్రూంలో నిర్మించిన (4560) గృహములలో 32 కోట్లతో జరుగుచున్న మౌలిక వసతుల పనులు మురికి కాలువలు సెప్టిక్ ట్యాంకులు సీవరేజ్ లైన్లు నీటి సరఫరా విద్యుత్ శక్తి పనులు పరిశీలించారు పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగుచున్న మురికి కాలువలు సెప్టిక్ ట్యాంకులు సీవరేజ్ లైన్ల నిర్మాణం వేగవంతం చేసి జనవరి మొదటి వారం వరకు పూర్తి చేయవలెనని నిర్దేశించారు నీటి సరఫరా ప్రతి బ్లాకు నీటి వసతి ఏర్పాట్లు ఎలాంటి లీకేజీలు లేకుండా అన్ని మరమ్మత్తులు డిసెంబర్ 15 వరకు పూర్తి చేయవలెనని నిర్దేశించారు ప్యానెల్ బోర్డులు అన్ని విధములుగా పూర్తి (520) గృహములు డిసెంబర్ 15 వరకు పూర్తి చేయవలెనని ఆదేశించారు సెప్టిక్ ట్యాంకులు నిర్మాణంలో సీపేజ్ వాటర్ తీసివేస్తూ బ్యాలెన్స్ వాటర్ ట్యాంకులు పూర్తి చేయవలెనని ఈ ఈ పి ఆర్ ని ఆదేశించారు ఈకార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ ఈ ఈ లు రెహమాన్ శేఖర్ రెడ్డి డి వై ఈ ఈ రాజేశ్వర్ మిళింద్ జలంధర్ తహాశీల్దార్ రామ్మోహన్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు భూమి పూజ...

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 43వ వార్డులో 10 లక్షలతో డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచమ్మ వాడ హనుమాన్ వాడ వ్యవసాయ ఆధారిత ప్రాంతమని రోడ్ల వెడల్పు నిమిత్తం డ్రైనేజీ స్లాబ్ ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు వార్డు కొన్ని సమస్యలు దృష్టికి వచ్చాయని సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు టెండర్ పూర్తి అయ్యిందని తెలిపారు గత ప్రభుత్వంలో చేసిన కాంట్రాక్టు బకాయిలు 5 కోట్లు ఈ ప్రభుత్వంలో చెల్లించడం జరిగిందని అందువల్లనే మళ్ళి పనులు జరుగుతున్నాయన్నారు జిల్లా కేంద్రం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు ముఖ్యమంత్రి సహకారం ఉందని జగిత్యాల అభివృద్ధికి 100 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు గంజ్ నాలా పై స్లాబ్ నిర్మాణం ఆలస్యం స్థానిక ప్రజల సమస్య కొంత ఉందని అధికారులు చైర్మన్ పరిశీలన చేయాలన్నారు ముఖ్యమంత్రి తో కల్సి జగిత్యాల ప్రాంత అభివృద్ధి కృషి చేస్తానన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కోట్లలో సిఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేశామన్నారు సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం లాంటిదన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కమిషనర్ చిరంజీవి స్థానిక కౌన్సిలర్ ఫిర్దోస్ తరున్నం ఏఈ శరన్ కౌన్సిలర్లు నాయకులు

యూత్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లాపి ఉద్యోగుల పెన్షనర్ల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం...

కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) ఎల్లాపి ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల జిల్లా ఎన్నికలు జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు గౌరవాధ్యక్షులుగా పూసాల ఆశోక్ రావు గౌరవ సలహాదారుగా సాయిని లక్ష్మీ కాంతారావు గౌరవ న్యాయ సలహాదారుగా వీరమల్ల మురళీ మనోహర్ రావు జిల్లా అధ్యక్షులుగా వేల్ముల ప్రకాష్ రావు కార్యదర్శిగా కందునూరి రాజు అసోసియేట్ అధ్యక్షులుగా వి ప్రభాకర్ రావు ఉపాధ్యక్షులుగా కోరుకంటి ప్రసాద్ రావు గాదె నర్సింగ రావు చందా కిషన్ రావు కోశాధికారిగా నాయిని సంజీవ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి గా తుల సంజీవ రావు సంయుక్త కార్యదర్శులుగా రాచకొండ నర్సింగ రావు జాజా రవిందర్ రావు తూము రామారావు వి శితేందర్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర కన్వేనర్ రాచకొండ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్నికల పరిశీలకులుగా తూము పృథ్వీదర్ రావు మాదాసు మోహన్ రావులు వ్యవహరించారు అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ప్రకాష్ రావును కార్యవర్గ ప్రతినిధులను సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర జిల్లా ఎల్లాపి ఉద్యోగ పెన్షనర్ల సంఘాల నాయకులు సన్మానించారు

# అయ్యప్ప దేవాలయ ఉత్సవాలకు అభివృద్ధి పనులకు విరాళాల అందజేత...



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) ప్రతి యేటా కోరుట్ల పట్టణ అల్లమయ్య గుట్ట పై గల అయ్యప్ప దేవాలయంలో నిర్వహించే సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవ అన్నదానానికి స్థానిక వాస్తవ్యులు గుండేటి నాగరాజు - రాధ దంపతులు 25,116 రూపాయలు అందజేశారు ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ ఈనెల 7వ తేదిన ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం నిర్వహిస్తున్నామని కన్యాదాతలుగా స్థానిక కంఠేశ్వర సేవా సమితి వారు వ్యవహరిస్తున్నారని ఈ కళ్యాణంలో పాల్గొనే వారికి కుజ దోషాలు తొలగిపోతాయని కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సుబ్రహ్మణ్యస్వామి ఆశీస్సులు పొందాలని కోరారు ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా ప్రహారీ గోడ నిర్మాణానికీ ఆడెపు శంకర్-భారత 51,116 రూపాయలు గట్ల ఆనంద్ - భాగ్యలక్ష్మి 21,116 రూపాయలు ఇట్యాల శంకర్ - విజయలక్ష్మి 11,116 రూపాయలు వనపర్తి చంద్రం-రమ్య దంపతులు 10,116 రూపాయలు విరాళంగా అందజేశారు ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన సహాయ కార్యదర్శులు తోట రాజు కాసు క్రాంతి కోశాధికారి జుంబర్తి రమేష్ ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్ నిమిషకవి నాగరాజు గౌరవ సలహాదారులు మరిపెల్లి రవి గౌడ్ ఆడెపు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కేజీబివిలో ఏఎన్ఎం పోస్టుకై దరఖాస్తు చేసుకోండి...

కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల దరూర్ క్యాంపులో గల కస్తూరిభా గాంధీ విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్న ఏఎన్ఎం పోస్టుకై దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి భూమయ్య కోరారు గురువారం విడుదల చేసిన ప్రకటన లో దరూర్ క్యాంప్ కేజీబీవి లో ఒక ఏ ఎన్ ఎమ్ పోస్ట్ ఖాళీగా ఉందని ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఉండి ఏఎన్ఎమ్ కోర్సు లో శిక్షణ పూర్తి చేసిన వారు అర్హులన్నారు ఆసక్తి కలిగిన అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరూర్ క్యాంప్ లోని కేజీ బివి లో తమ దరఖాస్తు లను అందజేయాలని ఎంఈఓ భూమయ్య కోరారు

# జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో డిసెంబర్ 14వతేదిన నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు అన్నారు గురువారం జడ్జి మాట్లాడుతూ ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టవే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి పేర్కొన్నారు

# కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లపై చార్జి సీటు...



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్యారంటీల గారడితో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ గ్యారంటీల గారడీ రుణమా అబద్ధమా 66 మోసాలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ఏడాదికావస్తున్న వారు ఇచ్చిన మోసపూరిత అబద్ధాల గ్యారంటీలు ఒకటి కూడా పూర్తిగా అమలు కాలేదని వాటిపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చార్జి సేటు దాఖలు చేశారు ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఏడాది పాలనను పూర్తి చేసుకుంది కానీ నమ్మి ఓటు వేసిన ప్రజల జీవితాల్లో మార్పు మాత్రం రాలేదని కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు గ్యారెంటీల గారడితో తెలంగాణ ప్రజలను అనేక రకాలుగా దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విజయోత్సవాల పేరిట మరిన్ని అబద్ధాల ప్రచారానికి తెరలేపుతోందన్నారూ డిసెంబర్ 7న కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల తరఫున విడుదల చేస్తున్న చార్జీట్ రైతులందరికీ 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ ఏకకాలంలో చేస్తామన్నారు కానీ అది కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు ప్రతి ఏటా రైతు భరోసా కింద రైతులు కౌలు రైతులకు ఎకరానికి ఇస్తామన్న 15 వేల రూపాయలు ఇప్పటి వరకు ఇవ్వకుండా మోసం చేసింది యువ వికాసం కింద విద్యార్థులకు ఇస్తామన్న 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు అనే అమలుకు నోచుకోలేదు అదే విధంగా నిరుద్యోగులకు నెలకు 4 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందని ద్రాక్ష గానే మిగిలింది మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం అమలు చేశామని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బస్సులను తగ్గంచడంతో రద్దీ పెరిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇంత వరకు ఏ ఒక్కరికి కొత్త పెన్షన్ మంజూరు కాలేదు ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన మాటను ఇప్పటి వరకు నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచినా కూడా బీసీ డిక్లరేషన్ కానీ సబ్ ప్లాన్ కానీ అమలు చేయలేదన్నారు అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఏ ఒక్క అర్హుడికి కూడా రేషన్ కార్డు అందరి పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల భద్రత ప్రమాదంలో పడిందని మహిళలపై వేధింపుల కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలనతో తెలంగాణ రాష్ట్రం మరింత అప్పుల ఊగులోకి కూరుకుపోతుందన్నారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రముఖులు వడ్డేపల్లి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జిల్లా కో కన్వీనర్ గుంటుక సదాశివ్ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఈ యాత్ర అసెంబ్లీ ప్రముఖ రాజేందర్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్ సుధాకర్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికేల నవీన్ కౌన్సిలర్ పెండం గణేష్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చింతపల్లి సాగర్ బిజెపి సీనియర్ నాయకులు ఇందూరి సత్యం చిరుమళ్ళ ధనుంజయ్ ఉరుమళ్ళ చరణ్ భారతీయ జనతా పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# నేల యొక్క ఆరోగ్యాన్ని భూసారాన్ని పరిరక్షించుకునే వద్ధతులపై రైతులకు అవగాహన

**-ఘనంగా ప్రపంచ మృత్తిక ఆరోగ్య దినోత్సవం**
**-ఏవో భోగ శ్రీనివాస్.**



ఖానాపురం డిసెంబర్ 5 వుదయం ప్రతినిధి: ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు నేల యొక్క ఆరోగ్యాన్ని భూసారాన్ని పరిరక్షించుకునే పద్ధతులపై రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని ప్రపంచ మృతిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని రైతులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ గ్రామాలలోని నేల యొక్క ఆరోగ్యాన్ని భూసారాన్ని పరిరక్షించుకునే పద్ధతులను, మట్టి నమూనా తీసే విధానం ప్రాముఖ్యతను గూర్చి రైతులకు కులం కుశంగా ఏవో వివరించారు. రైతులు ఎట్టి పరిస్థితిలో వరి,మొక్కజొన్న, పత్తి కొయ్యకాళ్లను కాల్చకూడదని, కాలిస్తే మిత్ర పురుగుల సంఖ్య మరియు సేంద్రీయ కర్బనములో గణనీయంగా తగ్గిపోతాయని తద్వారా భూసారం క్షీణత ఏర్పడి రైతులకు పంటల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని తెలుపుతూ, పర్యావరణ%శీ% కాలుష్యం అవుతుందని రైతులకు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు నాగరాణి, ఆశాదీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ కు మరమ్మత్తులు చేయించండి...



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) వాకర్స్ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల మినిస్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మరమ్మత్తులకు నోచుకోక మూలనపడే పరిస్థితులు నెలకొన్నాయి గత ప్రభుత్వ హయాంలో మునిసిపల్ ఆధ్వర్యంలో మినీ స్టేడియం తోపాటు పట్టణ పరిధిలో ఈ ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేశారు మినీ స్టేడియంలో నెలకొల్పిన ఈ జిమ్ సద్వినియోగాన్ని గుర్తించిన మునిసిపల్ పాలకవర్గం మహిళల కోసమంటూ మరో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేసింది ఇలా అక్కడ ఏర్పాటైన రెండు జిమ్ లతో ఎందరో వాకర్స్ తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకొంటుండగా ఇటీవలి కాలంలో అక్కడి జిమ్ పరికరాలు ఒక్కొక్కటిగా విరిగిపోతు వినియోగానికి దూరమవుతున్నాయిని వాకర్స్ అంటున్నారు అట్టహసంగా పట్టణ పరిధిలో ఎన్నో ఓపెన్ జిమ్ లను మునిసిపల్ పాలక వర్గం ఏర్పాటు చేయించినా వీటి మరమ్మత్తుల నిర్వహణ కు ఒక విభాగాన్ని ఏర్పాటు చేయకపోవడంతో ఒక మంచి ఆలోచనతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లక్ష్యం నీరుగారిపోతూ ప్రజా ధనం దుర్వినియోగం అయ్యే అవకాశాలున్నాయని విద్యావంతులైన వాకర్స్ అంటున్నారు ఓపెన్ జిమ్ లోని పరికరాలు పూర్తి స్థాయిలో చెడిపోకముందే మునిసిపల్ పాలకవర్గం అధికారులు మరమ్మత్తులు చేయించి ఓపెన్ జిమ్ లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని మినిస్టేడియంలోని వాకర్స్ కోరుతున్నారు

# విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ...



(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం కాటేప ల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం నోటు పుస్తకాలు,పెన్నులు ,చాక్లెట్లు అందజేశారు.అలాగే ఆయన మిత్రుడు సలీం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు అయిదువేల రూపాయలు విరాళంగా అందజేశారు.ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ రాజ్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థుల మధ్య పటేల్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.పాఠశాల తరపున ప్రదానోపాధ్యా యులు, ఉపాధ్యా యులు ,విద్యార్థులు గ్రామస్తులు శాలువా తో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు మొహిద్దిన్ పటేల్, మొగుల గౌడ్,ఇస్మాయిల్ పటేల్ ,సిరాజ్ పటేల్, గంగాగౌడ్, పెంటన్న,శంకర్, చాంద్ పాషా,అంజా గౌడ్, సాయులు, అశోక్, రాంచందర్, రామగౌడ్,రాందాస్,ఇలియాస్,రమేష్, పర్వయ్య, శాదుల్, కిషన్, ఆఫీన్,బన్ను,బాల్ రాజ్ ,రహీమ్,చందర్ తదితరులు పాల్గొన్నారు...

# మహిళలకు చీరలు పంచుతూ రిసెప్షన్ ఆహ్వానం

**-ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



కల్వకుర్తి డిసెంబర్ 4 (వుద యం ప్రతినిధి ) కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం మాజీ జెడ్పిటిసి ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు డాక్టర్ అనిల్,, డాక్టర్ భావన లా రిసెప్షన్ కు రావాలని మండలంలోని పెద్దూరు తాండ్ర గ్రామ మహిళలకు ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టి చీర అందించి రిసెప్షన్కు పాల్గొనాలని మరుగు డాక్టర్ అఖిల్ ఆహ్వానించారు. ఈనెల డిసెంబర్ ఆదివారం 8వ తేదీన ఉదయం 11 గంటలకి తలకొండపల్లి చౌరస్తాలో రిసెప్షన్ ని ఏర్పాటు చేస్తున్నట్లు మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలను చీరబొట్టుతో ఆహ్వానిస్తున్నారు దీంతో పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తలకొండపల్లి మండలం పెద్దూరు తండా మహిళలకు రిసెప్షన్ కోసం తలకొండపల్లి మహిళలకు ఉప్పల వెంకటేష్ అన్నగారు తమ కుటుంబ సభ్యులతో కలిసి చీరను,బొట్టును పెట్టి మహిళలకు అందజేసి రిసెప్షన్ కు ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం అంటే తనకి ఎంతో ఇష్టమని వేలాది మంది మహిళలకు చీర బొట్టుతో ఆహ్వానించి రిసెప్షన్ శుభకార్యాన్ని పేద మహిళలతో కలిసి ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# సాయిరామ దేవాలయంలో దత్త జయంతి వేడుకలు...

కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శ్రీ సాయిరామ దేవాలయంలో తేదీ 15 12 2024 ఆదివారం దత్త జయంతి సందర్భంగా దేవాలయంలో తేదీ 8 12 2024 ఆదివారం నుండి తేదీ 15 12 2024 ఆదివారం వరకు నిర్వహించే ఉత్సవ కార్యక్రమంలో భాగంగా దత్త జయంతి సందర్భంగా ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విశేష పూజ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడును తేదీ 15 12 2024 దత్త పౌర్ణమి రోజున ముఖ్యంగా ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి 11 గంటల 30 నిమిషాల వరకు గురు స్థానంలో శ్రీ బాబా వారికి భక్తులచే క్షీరాభిషేకం మధ్యాహ్నం 4 గంటల నుండి కోరుట్ల పట్టణ పురవీధులలో సాయినాథుని రథోత్సవం కలదు ఇట్టి ఉత్సవాల్లో భాగంగా తేదీ 8 12 2024 ఆదివారం నుండి 15 12 2024 ఆదివారం వరకు సామూహిక గురు చరిత్ర సప్తః పారాయణ కార్యక్రమం నిర్వహించబడును (పారాయణం చేయదలచిన వారు 98665717225 9490 9384 32 నెంబర్లలో ఫోన్ చేసి తమ పేర్లు ముందుగానే నమోదు చేసుకోగలరు) రథోత్సవం దేవాలయం నుండి కొత్త బస్టాండ్ ప్రసాద్ ఎలక్షన్ రోడ్ కూరగాయల మార్కెట్ రోడ్ కాలువగడ్డ జవహర్ రోడ్డు వెంకటేశ్వర స్వామి దేవాలయం గాంధీ రోడ్ లక్ష్మీ టాకీస్ ముందు నుండి ఝాన్సీ రోడ్ కల్లూరు రోడ్డు కొత్త బస్టాండ్ నుండి మెయిన్ రోడ్ మీదుగా దేవాలయమునకు చేరును కావున ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా ఆలయ కార్యనిర్వహణాధికారి కాంతారెడ్డి ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా.




ఖానాపురం డిసెంబర్ 5 వుదయం ప్రతినిధి:
మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన గోపగాని నరహరిగౌడ్ సాంబలక్ష్మి దంపతుల కుమార్తె వివాహానికి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి హాజరై నూతన వధూవరులు చామంతివిజేందర్ గౌడు లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లోకసాని రజనీకాంత్ రెడ్డి, గొపగాని హరీష్, దేశగాని సతీష్, ఉడుగుల అన్వేష్, ప్రశాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ విజేతలు



యాదాద్రి భువనగిరి /తుర్కపల్లి : డిసెంబర్ వుదయం ప్రతినిధి : తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పరీక్షలను నిర్వహించారు. బుధవారం గ్రామ పాఠశాల స్థాయిలో నిర్వహించి విజేతలను గురువారం మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పరీక్షలను నిర్వహించారు .వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాంతి శ్రీ, మనోజ్, మధుమిత, దత్తాయ పల్లి జెడ్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూశాలి, కావ్య, తెలుగు మీడియంలో వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, లక్ష్మీ శ్రీ ,దత్తాయ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వైష్ణవి విజేతలుగా నిలిచారు. ఈనెల 11వ తేదీన జిల్లాస్థాయిలో జరిగే జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్ రావు, వెంకన్న, వేణు, శ్రీనివాస్ రెడ్డి , బికం ,మాధురి, మల్లేశం ,సి ఆర్ పి వీరస్వామి, విద్యార్థులు ,పాల్గొన్నారు

# పల్లేల వారి వివాహవేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



డిసెంబర్ 5 అశ్వరావుపేట (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో పల్లేల రామలక్ష్మయ్య - సుజాత దంపతుల కుమారుడు భరత్ - లిఖిత ల వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ , కేవీ సత్యనారాయణ, వాసం శ్రీను, కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా

**-జౌళి శాఖ అద్వర్యంలో చేనేత సంబరాలు**



గద్వాల డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి): చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు, చేనేత వస్త్రాలు ధరించి, మాటల కన్నా చేతల ద్వారా మార్పును చూపించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ప్రజా పాలన- ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత సంబరాల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా డిసెంబరు 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం రెండవ స్థానం ఆక్రమించిందని, గద్వాల చేనేత చీరలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఖ్యాతి పొందాయని, భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్)కూడా సాధించాయని తెలిపారు. చేనేత రంగ కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కొత్త పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఇందులో థ్రిఫ్ట్ ఫండ్, పావుల వడ్డీ పథకాల కింద రుణాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చనిపోయిన 10 మంది నేత కార్మికుల కుటుంబాలకు చేయూత అందించేందుకు చేనేత భీమ పథకం క్రింద రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగాభివృద్ధికి విశేష కృషి చేస్తుందన్నారు. మీరు చూడాలని కోరుకునే మార్పుకు మీరు స్వయంగా మారాలి అనే గాంధీజీ వాక్యాన్ని ఉదహరిస్తూ, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి మాటలకంటే చేతల ద్వారా మార్పును చూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. చేనేత రంగం భారత స్వాతంత్ర్య పోరాటంలో కూడా కీలక పాత్ర పోషించిందని, ఖాదీ ఉద్యమాన్ని ప్రస్తావించారు. వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగం దేశంలో రెండో అతిపెద్ద ఉపాధి మార్గమని అన్నారు. ఈరోజుల్లో పాశ్చాత్య పోకడలు పెరుగుతున్న నేపథ్యంలో, భారతీయ సంప్రదాయమైన చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని తెలిపారు. చేనేత వృత్తిలోని నైపుణ్యాన్ని యువత తెలుసుకొని నేర్చుకోవాలని, ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించి, అవగాహన పెంచితే చేనేత రంగాన్ని కాపాడిన వారమవు తామని పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన గద్వాల చీరల స్టాళ్లను ప్రారంభించి, వాటి ప్రత్యేక డిజైన్లను చూసి స్థానిక చేనేత ఉత్పత్తుల్ని అభినందించారు.

అనంతరం చేనేత వృత్తిలో నైపుణ్యం పొందిన చేనేత కార్మికులను, ఫ్యాషన్ షోలో పాల్గొన్న విద్యార్థినిలను,వివిధ పాఠశాలలు కళాశాలల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా మేమెంటోలు, సర్టిఫికెట్లతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులకు 6.05 లక్షల రూపాయల పావలవడ్డీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, చేనేత, జౌలి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, ఉప సంచాలకులు నాగలత, సహాయ సంచాలకులు భిక్షపతి, జెడ్పీ సిఈఓ కాంతమ్మ, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శిశు, మాతృ మరణాలపై సమీక్ష సమావేశం



గద్వాల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప అధ్యక్షతన ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో డీఎమ్ హెచ్ ఓ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో "శిశు మరణాలు" మాతృ మరణాలు జరగకుండా ఉండాలంటే వైద్య సిబ్బంది అందరూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, శిశువులకు అన్ని రకాల వైద్య సేవలు క్రమం తప్పకుండా అందించాలని సూపర్ వైజర్ లను ఆదేశించారు. అదే విధంగా శిశు మరణాలు జరగకుండా ఉండాలంటే పుట్టిన శిశువుకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారము ఇస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు తాగించాలని, పిల్లలను చలికాలంలో వెచ్చగా ఉన్ని వస్త్రంతో కప్పి ఉంచాలి. ఐదు సంవత్సరాల వరకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అదేవిధంగా బాలింతకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్.రిజ్వానా తన్వీర్ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో శిశువులు ఎవరైనా డయేరియా, నిమోనియా (తీవ్రమైన దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం, పక్కటెముకలు ఎగరవేయడం, జ్వరము ఎక్కువగా ఉండటం) వ్యాధితో బాధపడుతూ ఉంటే అటువంటి శిశువులను సాధ్యమైనంత తొందరగా జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్. ప్రసూన రాణి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, తల్లిపాల గురించి, అనుబంధ ఆహారం గురించి, చేతుల పరిశుభ్రత గురించి, తల్లితండ్రుల పోషణ గురించి, ఓఆర్ఎస్ ద్రావణం గురించి, జింక్ మాత్రల గురించి, ఐ. ఎఫ్ .ఏ. సిరప్ గురించి, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కలిగించాలని తెలిపారు. రిపోర్టింగ్ సూపర్వైజర్లు అందరూ రిపోర్టింగ్ ఫార్మేట్లను తప్పనిసరిగా నెలవారి సమీక్ష సమావేశంలో అందజేయాలని తెలిపారు. అనంతరం డిఎమ్ హెచ్ ఓ, ప్రోగ్రాం ఆఫీసర్లు న్యుమోనియా వ్యాధికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ ప్రసూన రాణి, డాక్టర్ రాజు, డాక్టర్ తన్వీర్ రిజ్వాన, మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే. మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, వరలక్ష్మి, తిరుమలరెడ్డి, శ్యాంసుందర్ రామాంజనేయులు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిపోర్టింగ్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తే అక్రమ అరెస్టలా...

**-భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**
**-జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



కోరుట్ల డిసెంబర్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో గురువారం భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావసంతా సురేష్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ భారత దేశంలో 1978లో ఇందిరా గాంధీ హయాంలో ఎమర్జెన్సీ ఉన్నట్టు ఇప్పుడు తెలంగాణలో ఎమర్జెన్సీ తలపిస్తున్నదన్నారు మాట్లాడితే అరెస్టులు జూటా మాటలతో ప్రజలను నమ్మిస్తున్నారన్నారు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రతిపక్ష పార్టీగా ప్రజలకు అండగా ఉంటామన్నారు రేవంత్ రెడ్డికి ఊహించని పదవి వచ్చిందని పిచ్చి మాటలు మానుకొని ఇచ్చిన హామీలను అమలు చేసి మంచి పాలన అందించాలని నీతో పలికాదు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేస్తే ఏసీపీ సీఐ ఫిర్యాదు తీసుకోకపోవడం తిరిగి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు చేయడం మాజీ మంత్రి హరీష్ రావు పై జగదీశ్వర్ రెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు పెట్టడాన్ని జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుందని కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దేంగా మౌలిక సదుపాయాల కల్పన మంచి పరిపాలన అందించారని పెండ్లి పోలీస్ విధానం స్నేహపూర్వక వాతావరణం ఉండేదని ఇప్పుడు పోలీసులను ముందు పెట్టుకుని అక్రమ అరెస్టులు నాయకుల పర్మిషన్ లేకుండా పోలీసులు వివరించే పరిస్థితి లేదన్నారు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విషయంలో ఫిర్యాదు చేయడానికి వస్తే తన మీద కేసు పెట్టడం ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ కేసులు పెడుతున్నారు అన్నారు హరీష్ రావు పై అక్రమ కేసులు కేటీఆర్ పై కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు రక్షణ శాంతి పద్ధతులను కాపాడాల్సిన పోలీసులు అక్రమ అరెస్టులు పడుతుందా హెచ్చరిస్తున్నామన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మేము తప్ప ప్రభుత్వాన్ని ప్రశ్నించవద్దా ప్రతిపక్షల గొంతు నొక్కుతున్నారు గురుకుల పాఠశాల విద్యార్థుల భోజన విషయంలో విద్యార్థులు ఆందోళన చేపడితే దీని వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందనడం ఎంతవరకు సమంజసం గురుకులంలో విద్యార్థులు ఎదుర్కొంట సమస్యలపై వారికి మద్దతుగా గురుకులాలకు వెళితే అరెస్టులు చేయడమా ప్రభుత్వం ప్రజలకు జవాబు తారితనంగా ఉండాలి కానీ ఇలా అక్రమ అరెస్టులు చేయడమేంటని రైతు రుణమాఫీ రైతు భరోసా గురించి రైతుకు ప్రశ్నిస్తున్నారని గురుకుల విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని మంచి పాలన అందించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అనంతరం దావ వసంత సురేష్ మాట్లాడుతూ ప్రజా పాలనాన్ని చెప్పి ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన చేస్తున్నారని గురుకుల విద్యార్థులకు సరిగా అన్నం పెట్టని మీరు విజయోత్సవాలు దేనికి చేసుకుంటున్నారని ప్రశ్నించారు ఆడవాళ్లను కోటీశ్వరులు చేస్తామన్నారు ముందు కళ్యాణ లక్ష్మి తులం బంగారం విద్యార్థినులకు స్కూటీ ఇవ్వాలని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇలా అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని ఇచ్చిన హామీలను నెరవేర్చి మంచి పాలన అందించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ పేడ్ చైర్మన్ లోకబాపురెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచంద్ర రావు నాయకులు గోస్కుల జలంధర్ మాధవరావు వోల్లెం మల్లేశం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

